RNI NO. TELTEL 2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎటిటర్ జి. శ్రీనివాస్ సంపుటి 02 సంచిక 466 శనివారం 14 జూన్ 2025 పేజీలు:4 వెల 2/-

Simultaneoulsy Published from Andhra Pradesh &Telangana




## కొండను తవ్వి... ఎలుకను పట్టారు?

కేబినెట్ విస్తరణపై పెద్ద హైప్ తీసుకొచ్చిన కాంగ్రెస్

ఆరు ఖాళీలలో ...మూడు భర్తీ

మూడు రోజులు కొనసాగిన హైడ్రామా....

మార్పులు లేకుండానే...కొత్త మంత్రులకు శాఖలు

విస్తృత చర్చల అనంతరం అధిష్టానం నిర్ణయం

> తెలంగాణ కేబినెట్ విస్తరణ తర్వాత ప్రస్తుతం ఉన మంత్రుల శాఖలు కూడా మారుతాయని అంతా భావించరు. ఈమేరకు అధిష్టానం కూడా.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ఢిల్లీకి పిలిపించింది. దీంతో చాలా మంది శాఖలు మారుతాయన్న సంకేతాలు వెలువడ్డాయి. కానీ అధిష్టానం మాత్రం పెద్ద హైప్ తీసుకొచ్చి.. తుస్సుమనిపించింది. ప్రస్తుత మంత్రుల శాఖలు మార్చకుండా.. కొత్తవారికి శాఖలు కేటాయించింది.కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుతో తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. ఈ నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో సమర్థవంతమైనితీరుకు దోహదపడుతుందని భావిస్తున్నారు.

**హైదరాబాద్, జూన్ 13** తెలంగాణలో ఏడాదిన్నర తర్వాత మంత్రివర్గ విస్తరణ జరిగింది. కొత్తగా ముగ్గురు మంత్రులను సీఎం రేవంత్‌రెడ్డి తన కేబినెట్‌లోకి తీసుకున్నారు. అయితే వారికి శాఖల కేటాయింపునకు మూడు రోజుల సమయం పట్టింది. ఇందుకోసం అధిష్టానం.. క్షీరసాగర మధనం చేసినంత బిల్డప్ ఇచ్చింది. కానీ చివరకు కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా శాఖలు కేటాయించింది.తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి.. కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాలతో జూన్ 8న మంత్రివర్గ విస్తరణ చేశారు. ఏడాదిన్నర పాలనలో మంత్రివర్గ విస్తరణ అనేకమార్లు వాయిదా పడింది. చివరకు అధిష్టాన్ గ్రీన్ సిగ్నల్‌తో ఆరు ఖాళీల్లో మూడు భర్తీ చేశారు. ఇద్దరు ఎస్సీలు, ఒక బీసీకి పదవి ఇచ్చారు. అయితే వారికి శాఖల కేటాయింపునకు సీఎం రేవంత్ మళ్లీ ఢిల్లీ వెళ్లాల్సి వచ్చింది. అధిష్టానం కూడా ముగ్గురికి పదవులు ఇచ్చేందుకు మూడు రోజులు మేధో

మిగతా 2లో

ఈ ఏడాది కొత్తగా

## 571 బడులు

**పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచడమే లక్షం**

**నాణ్యమైన విద్యకు ఎంత ఖర్చుయినా వెనుకాడం**

**బోధనా ప్రమాణాలపెంపునకు అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచనలు**



**హైదరాబాద్ జూన్ 13** రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలున్న గ్రామాలు, పట్టణాల్లో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలని, ఆ మేరకు మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు ట్రైనింగ్, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత ఖర్చయినా వెనుకాడేది లేదని ఆయన స్పష్టం చేశారు.తెలంగాణలో పాఠశాలలు 12వ తేదీన పునఃప్రారంభమైన క్రమంలో కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో విద్యాశాఖ అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. బోధనా ప్రమాణాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలను ముఖ్యమంత్రి సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, కే.కేశవరావు, సీఎంవో, విద్యా శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు నైపుణ్యాల పెంపునకు వీలుగా విద్యావ్యవస్థను మార్చాలని, హైస్కూల్ స్థాయి నుంచి విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తే

మిగతా 2లో

## ఎలా అరెస్ట్ చేస్తారు

**వేరొకరి వ్యాఖ్యలకు పిటిషనర్‌ను ఎలా అరెస్ట్ చేస్తారు**

**తక్షణమే విడుదల చేయాలి: సుప్రీం కోర్టు**



2



## ఇండియా కూటమికి షాక్

**బిహార్ ఎన్నికల్లో ఒంటరిగా ఆప్ పోటీ–**

**243 స్థానాల్లో ఒంటరి పోరు**

**బిహార్ ఆప్ చీఫ్ రాకేశ్ కుమార్ వెల్లడి**

2

## డీజీసీఏ కీలక నిర్ణయం

**ఎయిర్ ఇండియా విమానాల తనిఖీ మరింత పెంచాల్సిందేనని ఆదేశించిన డీజీసీఏ**




2

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంలో 241 మంది మరణించిన నేపథ్యంలో డైరక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) కీలక నిర్ణయం తీసుకుంది. జెనెక్స్ ఇంజిన్‌లతో నడిచే ఎయిర్ ఇండియా బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానాల భద్రతా తనిఖీని మరింత పెంచాలని శుక్రవారం ఆదేశించింది.

నా పోరాటం ఇక్కడితో...

## ఆగదు

కేబినెట్‌లోచోటు దక్కకపోవడంతో అసంతృప్తి

బుజ్జగించిన కాంగ్రెస్ నాయకులు

పదవి లేకపోయినా...ప్రజల కోసమే పోరాటం

ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆసక్తికర పోస్ట్



**హైదరాబాబ్, జూన్ 13,** తెలంగాణ కాంగ్రెస్ పార్టీలోని కీలకమైన నేతల్లో కోమటిరెడ్డి బ్రదర్స్ కూడా ఉన్నారు. వీరిలో ఇప్పటికే ఒకరు మంత్రి వర్గంలో ఉండగా మరొకరు ఎమ్మెల్యేగా ఉన్నారు. గత ఎన్నికల సమయంలో బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన ఈయన అసెంబ్లీ ఎన్నికల్లో భారీ విజయం సాధించి కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయనకు ఉన్న పలుకుబడి, ప్రజాదరణతో ఎంపీ ఎన్నికల్లో పార్టీ ఇచ్చిన బాధ్యతలను విజయవంతం చేసిన ఆయన మంత్రి పదవిపై అనేక ఆశలు పెట్టుకున్నారు. కానీ సామాజిక సమీకరణల నేపథ్యంలో ఇటీవల జరిగిన కేబినెట్ విస్తరణలో ఆయనకు చోటు దక్కకపోవడంతో రాజగోపాల్ రెడ్డి తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. దీంతో పార్టీ పెద్దలు ఆయన ఇంటికి వెళ్లి బుజ్జగించారు.అయితే, సామాజిక సమీకరణల నేపథ్యంలో

మిగతా 2లో



## కేసీఆర్‌కు వైద్య పరీక్షలు

**ఆరోగ్య పరీక్షల నిమిత్తం ఏఐజీ ఆసుపత్రికి వెళ్లిన మాజీ సీఎం కేసీఆర్**

**సాధారణ గ్యాస్ట్రిక్ పరీక్షలు చేశామన్న ఏఐజీ వైద్యులు**

2

రాజకీయ కక్షతోనే

## కేటీఆర్‌కు నోటీసులు

**దృష్టి మళ్లించేందుకే దర్యాప్తు సంస్థల దుర్వినియోగం**

**ఫార్ములా ఈ–రేసుతో పెరిగిన హైదరాబాద్ ప్రతిష్ట**

**ఎన్నిరకాలుగా వేధించినా ప్రశ్నించడం ఆపే ప్రసక్తేలేదు**

**మాజీ మంత్రి హరీశ్‌రావు**



అగ్రిగోల్డ్ బాధితులకు

## గుడ్ న్యూస్

**అగ్రిగోల్డ్ సంస్థ ఆస్తులు బాధితుల పంపిణీ కోర్టు అనుమతి**

**లక్ష మందికి మేలు**

**కోర్టు ఆదేశాలతో సొమ్ము పంపిణీకి ఈడీ ఏర్పాట్లు**

2018 నుంచి ఈడీ జప్తు చేసిన అగ్రిగోల్డ్ సంస్థ ఆస్తులను బాధితులకు పంపిణీ చేయడానికి హైదరాబాద్ మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టు అనుమతి ఇచ్చింది. అగ్రిగోల్డ్ బాధితులకు గుడ్ న్యూస్ అగ్రిగోల్డ్ బాధితులకు అతి పెద్ద ఊరట లభించింది.

2

## బతికుండగానే శ్మశానానికి!

**తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న అభాగ్యుడు**

**జగిత్యాల జిల్లాలో ఇంట్లోకి రానివ్వని యజమాని**

**శ్మశానానికి తీసుకెళ్లిన కుటుంబం**



2

## డీజీసీఏ కీలక నిర్ణయం

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంలో 241 మంది మరణించిన నేపథ్యంలో డైరక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) కీలక నిర్ణయం తీసుకుంది. జెనెక్స్ ఇంజిన్‌లతో నడిచే ఎయిర్ ఇండియా బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానాల భద్రతా తనిఖీని మరింత పెంచాలని శుక్రవారం ఆదేశించింది. టాటా గ్రూప్ యాజమాన్యంలో ఎయిర్ ఇండియా ఉంది. ప్రస్తుతం ఎయిర్ ఇండియా ఫ్లీట్?లో 26 బోయింగ్787-8 విమానాలు, 7 బోయింగ్ 787-9లు ఉన్నాయి. ఈ విమానాల్లోని వివిధ వ్యవస్థలను తనిఖీలు చేయాలని, కచ్చితంగా టేకాఫ్ పారామితులను సమీక్షించాలని ఏవియేషన్ వాచ్‌డాగ్ డీజీసీఏ స్పష్టం చేసింది. జెనెక్స్ ఇంజిన్‌లతో నడిచే బోయింగ్ 787-8, బోయింగ్? 787-9 విమానాల విషయంలో అదనపు నిర్వహణ చర్యలను తక్షణమే అమలు చేయాలని ఎయిర్? ఇండియాను డీజీసీఏ ఆదేశించింది. అంతేకాదు ఈ చర్యలను డీజీసీఏ ప్రాంతీయ కార్యాలయాలతో సమన్వయంతో నిర్వహించాలని స్పష్టం చేసింది.

## ఇండియా కూటమికి షాక్

ఇండియా కూటమికి ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) మరోసారి షాక్ ఇచ్చింది. మరికొద్ది రోజుల్లో జరగనున్న బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరి పోరుకు సిద్ధమని ప్రకటించింది. 243 స్థానాల్లోనూ తమ పార్టీ అభ్యర్థులను నిలబెట్టనున్నట్లు బిహార్ ఆప్ చీఫ్ రాకేశ్ కుమార్ వెల్లడించారు. దీంతో మహాఘట్ బంధన్, ఎన్డీఏ కూటమి కాకుండా మూడో పక్షంగా ఆప్ పోటీ చేయనుంది. హరియాణా మాదిరిగానే కాంగ్రెస్ కూటమిని ఆప్ దెబ్బకొడుతుందా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. మరి ఆప్ వల్ల నష్టపోయే పార్టీలేవి ఆప్ ఒంటరి పోరు ఇండియా కూటమిని దెబ్బతీస్తుందా ఎన్డీఏకు మేలు చేకూరుతుందా వేచి చూడాల్సిందే...

## ఈ ఏడాది కొత్తగా 571 బడులు

భవిష్యత్తులో వారు తమకు ఇష్టమైన రంగంలో రాణించే అవకాశం ఉంటుందని రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో పట్టణీకరణ వేగంగా సాగుతున్న నేపథ్యంలో విద్యాశాఖ పురపాలక శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. హెచ్‌ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో ప్రజా అవసరాల కోసం కేటాయించిన స్థలాల్లో స్కూళ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

## కేసీఆర్‌కు వైద్య పరీక్షలు -

హైదరాబాద్: మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య పరీక్షల నిమిత్తం నేడు ఆయన ఏఐజీ ఆసుపత్రికి వచ్చారు. సాధారణ గ్యాస్ట్రిక్ పరీక్షలు చేశామని డాక్టర్లు తెలిపారు. డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్‌కు వైద్య పరీక్షలు నిర్వహించారు.

## అగ్రిగోల్డ్ బాధితులకు గుడ్ న్యూస్

**హైదరాబాద్, జూన్ 13 :** అగ్రిగోల్డ్ బాధితులకు అతి పెద్ద ఊరట లభించింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) హైదరాబాద్ జోన్ అధికారుల కృషితో లక్షల మంది ఖాతాదారులకు మేలు జరగనున్నది. 2018 నుంచి ఈడీ జప్తు చేసిన అగ్రిగోల్డ్ సంస్థ ఆస్తులను బాధితులకు పంపిణీ చేయడానికి హైదరాబాద్ మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు ఈడీ అధికారులు శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. ఈడీ జప్తు చేసిన ఆస్తులు మార్కెట్ విలువ ప్రకారం సుమారు రూ.7 వేల కోట్లుగా అంచనా వేశారు. అగ్రిగోల్డ్ గ్రూప్ కంపెనీలు నడిపిన పొంజీ సీమ్ బాధితులకు త్వరలోనే సొమ్మును అందజేయనున్నట్టు తెలిపారు. సుదీర్ఘకాలంగా నిరీక్షిస్తున్న అగ్రిగోల్డ్ బాధితులు ఈడీ ప్రకటనతో హర్షం వ్యక్తంచేస్తున్నారు.

## బతికుండగానే శ్మశానానికి!

ధర్మపురి, జూన్13 : చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న ఓ అభాగ్యుడిని కిరాయి ఇంట్లోకి యజమాని రానివ్వకపోవడంతో బతికుండగానే అతడిని కుటుంబసభ్యులు శ్మశానానికి తరలించిన హృదయ విధారక ఘటన జగిత్యాల జిల్లా ధర్మపురిలో స్థానికులను కలచివేసింది. పెద్దపెల్లి జిల్లా జూలపల్లి మండలం కుమ్మరికుంటకు చెందిన రంగు గోపి (45) చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి పొట్టచేతపట్టుకొని ధర్మపురికి వచ్చాడు. 20 ఏండ్లుగా ఓ ఇంట్లో అద్దెకు ఉండి ధర్మపురిలోనే టిఫిన్ బండి నడుపుకొంటూ బతుకు నెట్టుకొచ్చాడు. ఇడ్లీ బండితో వచ్చిన ఆదాయంతోనే ఇద్దరు చెల్లెళ్ల పెండ్లి చేశాడు. కొద్ది నెలలుగా గోపి తీవ్ర అనారోగ్యంతో మంచానికే పరిమితమయ్యాడు. చికిత్సకోసం అతడి చెల్లెళ్లు కరీంనగర్‌లోని ఓ దవాఖానలో చేర్పించారు. రెండు రోజులుగా అతడి శరీరం చికిత్సకు సహకరించడం లేదని, ఇంటికి తీసుకెళ్లాలని వైద్యులు సూచించడంతో ఓ ప్రైవేటు వాహనంలో శుక్రవారం ధర్మపురికి తీసుకొచ్చారు. గోపిని ఇంట్లోకి తీసుకురావద్దని ఇంటి యజమాని తెగేసి చెప్పడంతో చేసేదేం లేక అక్కడి నుంచి నేరుగా శ్మశానవాటికకు తరలించారు. అక్కడే కర్మకాండల షెడ్డులో పడుకోబెట్టి కన్నీరుమున్నీరవుతున్నారు. బతికుండగానే గోపిని శ్మశానానికి తీసుకెళ్లడం స్థానికుల హృదయాలను ద్రవింపజేసింది.

## రాజకీయ కక్షతోనే కేటీఆర్‌కు నోటీసులు

హైదరాబాద్, జూన్ 13 : ఆరు గ్యారెంటీల అమలు, ప్రభుత్వ వైఫల్యాలను అడుగడుగునా ఎండగడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై రాజకీయంగా కక్ష సాధించేందుకే ఫార్ములా-ఈ రేస్ వ్యవహారంలో ఏసీబీ నోటీసులు జారీచేసిందని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. పాలనా వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే సీఎం రేవంత్‌రెడ్డి దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారని, అందులో భాగంగానే కేటీఆర్‌కు నోటీసులు ఇచ్చారని శుక్రవారం ఎక్స్ వేదికగా విమర్శించారు. రేవంత్ సర్కారు డైవర్షన్ డ్రామాలు నడుపుతూ బీఆర్ఎస్‌ను బద్నాం చేసేందుకు యత్నిస్తున్నదని దుయ్యబట్టారు. ఎన్ని చిల్లర ప్రయత్నాలు చేసినా రేవంత్ రాజకీయ అరాచకత్వం విజయం సాధించే ప్రసక్తేలేదని పేర్కొన్నారు. సీఎం డైవర్షన్ పాలిటిక్స్ ప్రజలకు ఇప్పటికే అర్థమయ్యాయని, తగిన సమయంలో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఫార్ములా-ఈ కారు రేస్‌తో తెలంగాణ ప్రతిష్ఠ పెరిగిందని, పెట్టుబడులు వెల్లువెత్తాయని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## అస్తవ్యస్తం ?

కార్యదర్శులు ట్రాక్టర్ల తాళాలను అధికారులకు అప్పగించి చేతులు దులుపుకుంటున్నారు. జిల్లాలో 469 పంచాయతీలుండగా అన్ని చోట్ల చెత్త సేకరణ కోసం ట్రాక్టర్లను కొ నుగోలు చేశారు. వాటికి సంబంధించిన కిస్తీలు ప్రతినెల రూ.6 వేల నుంచి రూ.12 వేల వరకు చెల్లించాల్సి ఉండగా పంచాయతీల్లో నిధులు లేక ఏడాదిన్నర కాలంగా పెండింగ్లో ఉన్నా యి. పంచాయతీల్లో ఉన్న కొద్ది నిధులు పారిశుద్ధ్య పనులకే సరిపోతుండగా మిగతా పనులకు ఆటంకంగా మారింది. ట్రాక్టర్లు తీసుకుని ఐదేళ్లు దాటడంతో తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. వాటిని బాగు చేయించాలంటే రూ.30 వేల వరకు ఖర్చవుతుండడం తో పంచాయతీలకు భారంగా మారింది. కనీసం డీజీల్కు డబ్బులు లేక కొన్ని పల్లెల్లో వారానికి ఓసారి మా త్రమే చెత్త సేకరణ చేస్తున్నారు. పెద్ద పంచాయతీల్లో డీజిల్, కిస్తీలకు సంబంధించిన నగదు సర్దుబాటు చేస్తున్నా..చిన్న పంచాయతీల్లో మాత్రం ట్రాక్టర్లు తిప్పలేని పరిస్థితి ఉంది. జిల్లాలోని చాలా మండలాల్లోని చిన్న పంచాయతీల్లో పన్నుల రూపంలో వచ్చే ఆదాయం సుమారు రూ.50 వేల లోపే ఉంటుంది. ఇప్పటికే విద్యుత్ దీపాలు, బ్లీచింగ్, సభలు నిర్వహించిన సందర్భాల్లో షామియానాలు, భోజనా ల ఖర్చులకు అప్పులు చేస్తున్నారు. నిధులు కొరతతో ట్రాక్టర్లకు డీజిల్ ఖర్చులెందుకని ప్రకృతి వనాలకు నీళ్లు పో యడం కూడా విస్మరిస్తున్నారు. మరో పక్క బ్యాంకులు బకాయిలు చెల్లించనందుకు వడ్డీ వేస్తూనే.. ఇంకో పక్క వాహనం సీజ్ చేస్తామని నోటీసులు జారీ చేస్తున్నారు.

కొరవడిన అధికారుల పర్యవేక్షణ

పారిశ్రామిక ప్రాంతమైన అప్పటి పాల్వంచ పురపాలకన్, ప్రస్తుతం కొత్తగూడెం నగరపాలక సంస్థలో క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ కొరవడింది. గత 30 సంవత్సరాలుగా పాలకవర్గం లేకపోవడం, ప్రత్యేక అధికారుల పాలనలో సమస్యలపై క్షేత్రస్థాయి పర్యవేక్షణ లేకపోవడం ప్రజల్లో అనేక ఇబ్బందులను గురిచేస్తున్నాయి. గత ఏడాది కాంట్రాక్ట్ కాలనీలో ఏర్పాటు చేసిన డ్రైనేజ్ ఏడాది గడవకముందే కుంగిపోవటంతో మురుగునీరు నిలిచి దుర్గంధం వెదజల్లుతోంది. మూడు నెలలైనా అధికారులు అటువైపు చూసిన దాఖలాలు లేవు. వనమా కాలనీలో రోడ్డుపైన నిర్మించిన ఇల్లు ద్విచక్ర వాహన చోదకులకు ప్రమాద భరితంగా మా రింది. ఒక స న్ను నుంచి ప్రధాన రోడ్డుకు ప్రయాణించాలంటే ర్యాంప్ ఎత్తు భాగంలో ఉంది. దీంతో వాహనం వేగంగా వస్తే తప్ప ప్రధాన రోడ్డు పైకి వచ్చే పరిస్థితి లేదు. ఈ క్రమంలో ప్రధాన రోడ్డుపై వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశాలు మెం డుగా కనిపిస్తున్నాయి. ఆ ప్రాంతంలో నిర్మించిన ఇల్లు కారణంగా ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఇవి కేవలం మచ్చుతునకాల మాత్రమే. పాల్వంచలోని 22 వార్డుల్లో ఇలాంటి సమస్యలే నెలకొని ఉన్నాయి. ఇప్పటికైనా పట్టణ ప్రణాళిక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## వరంగల్‌లో మరో ఆర్టీసీ డిపో

వహిస్తోంది. పాతబడిన బస్సుల స్థానంలో ఆధునిక సాంకేతికతతో కూడిన, పర్యావరణ హితమైన బస్సులను ప్రవేశపెడుతున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం ఎయిర్ కండిషన్డ్ బస్సులు, స్లీపర్ బస్సులు, విద్యుత్ బస్సులను కూడా అందుబాటులోకి తెస్తున్నారు. ఇది ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాన్ని అందిస్తూనే.. కాలుష్య నియంత్రణకు కూడా దోహదపడుతుంది. ప్రజారవాణాను మరింత విస్తృతం చేయడానికి ప్రభుత్వం కొత్త బస్సు డిపోలను ఏర్పాటు చేస్తోంది. తాజాగా ములుగు జిల్లా ఏటూరునాగారంలో 99వ ఆర్టీసీ డిపోకు నేడు శంకుస్థాపన చేశారు. రూ.4.5 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ డిపో ద్వారా ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దుల్లోని ఏటూరునాగారం ప్రజలకు రవాణా కష్టాలను తీర్చనున్నారు. ఈ మేరకు రవాణాశాఖ మంత్రి పొన్నం ట్విట్టర్ వేదికగా వివరాలు వెల్లడించారు. ములుగు జిల్లాలో ఆర్టీసీ బస్సు డిపోకు శంకుస్థాపన సందర్భంగా ములుగు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు. ఈ బస్సు డిపో ద్వారా ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దుల్లోని ఏటూరు నాగారంలో బస్సు డిపో నెలకొల్పడంతో అక్కడి ప్రజల రవాణా కష్టాలు తీరనున్నాయి. రాష్ట్రంలో మారుమూల ప్రాంతాలలో కూడా ప్రజా రవాణాను మెరుగుపర్చడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్త బస్సులు ,కొత్త డిపోలు,కొత్త బస్ స్టేషన్‌ల అభివృద్ధి ,కొత్త నియామకాలు చేపడుతుంది.' అని పొన్నం ట్వీట్ చేశారు. బస్సు డిపోలతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా బస్ స్టేషన్ల ఆధునీకరణపై కూడా ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రయాణికులకు మెరుగైన వెయిటింగ్ రూమ్‌లు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు వంటి మౌలిక వసతులను కల్పించడం ద్వారా ప్రయాణ అనుభవాన్ని మెరుగుపరుస్తుంది.

## నా మాట వినకుంటే మారణహోమం తీవ్రరూపం దాలుస్తుంది

అమెరికా: "నేను ఎన్ని చెప్తున్నా కొందరు ఇరాన్ నేతలు పట్టించుకోకుండా ధైర్యంగా మాట్లాడుతున్నారు. కానీ భవిష్యత్‌లో ఏం జరుగుతుందో వారికి కూడా తెలియదు. ఇరాన్‌లో ఇప్పటికే చాలామంది ప్రాణాలు కోల్పోయారు. భారీ విధ్వంసం జరిగింది. ఈ మారణహోమం మరింత దారుణంగా మారొచ్చు. పరిస్థితులు చేయి దాటకముందే ఇరాన్ మాతో ఒప్పందం చేసుకోవాలి" అని ట్రంప్ సూచించారు. తాను చెప్పినట్లు చేస్తే ఇక మరణాలు, విధ్వంసాలు ఉండవని ఆయన వ్యాఖ్యానించారు. తమతో ఒప్పందం కుదుర్చుకోవడానికి ఇరాన్‌కు ఒక అవకాశం తర్వాత మరో అవకాశం ఇస్తూ వచ్చానని ట్రంప్ గుర్తు చేశారు. ప్రపంచంలోనే ఎక్కడా లేని అత్యుత్తమ, అత్యంత ప్రాణాంతకమైన సైనిక పరికరాలను అమెరికా తయారు చేస్తోందని, వాటిలో చాలావరకు ఇజ్రాయెల్ వద్ద ఉన్నాయని ట్రంప్? అన్నారు. ఆ ఆయుధాలను ఎలా వాడాలో ఇజ్రాయెల్‌కు తెలుసని, ఆ తర్వాత పరిస్థితి తాను ఊహించిన దానికంటే దారుణంగా ఉంటుందని ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక చేశారు. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడి గురించి ఓ మీడియా సంస్థ ప్రతినిధి ట్రంప్‌ను ప్రశ్నించగా, ఇలా స్పందించారు. ఇజ్రాయెల్ దాడులు అద్భుతంగా ఉన్నాయని కితాబిచ్చారు. తాము ఛాన్స్‌లు ఇచ్చినా ఇరాన్ వాడుకోలేకపోతోందని కామెంట్ చేశారు. తాము ఇచ్చే ఆఫర్లను ఎన్నిసార్లు తిరస్కరిస్తే, అంతే తీవ్రతతో పశ్చిమాసియా ప్రాంతంలో పర్యవసానాలు ఉంటాయని ట్రంప్ తేల్చి చెప్పారు. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య జరిగే సైనిక ఘర్షణలో అమెరికా భాగమవుతుందా అని ట్రంప్‌ను అడగగా, "దీనిపై నేను ప్రస్తుతానికి స్పందించాలని అనుకోవడం లేదు" అంటూ వెళ్లిపోయారు. శుక్రవారం రాత్రికల్లా అమెరికా జాతీయ భద్రతా మండలితో ట్రంప్ భేటీ కానున్నారు. ఇరాన్ విషయంలో ఏవిధంగా ముందుకు పోవాలి ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రతిదాడికి దిగితే స్పందించాలి ఇరాన్‌ను సైనికపరంగా ఎలా కట్టడి చేయాలి అనే అంశాలపై ఈ సమావేశంలోనే వ్యూహాలను సిద్ధం చేసే అవకాశం ఉంది.

## కొండను తవ్వి ఎలుకను పట్టారు ?

మథనం చేసింది. చివరకు కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు ఎలాంటి మార్పులు లేకుండా ముగ్గురికి శాఖలు కేటాయించింది. దీంతో ముగ్గురు కొత్త మంత్రులకు శాఖలను కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది. ఈ కేటాయంపు ప్రక్రియలో కాంగ్రెస్ అధిష్టానం సీనియారిటీ, అనుభవం, పార్టీ లోయల్టీని దష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకుంది.

కొత్త మంత్రులకు కేటాయించిన శాఖలు ఇవీ..

ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, కొత్త మంత్రులకు కేటాయించిన శాఖల వివరాలు ఇలా ఉన్నాయి.

గడ్డం వివేక్: కార్మిక, మైనింగ్ శాఖలు

వాకిటి శ్రీహరి: పశుసంవర్ధక, క్రీడలు, యువజన శాఖలు

అడ్లూరి లక్ష్మణ్: ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ

శాఖల కేటాయింపుపై పార్టీలో హాట్ టాపిక్

కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు అంశం కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. ఈ ప్రక్రియలో ఎవరికి ఏ శాఖ దక్కుతుందనే చర్చలు రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తించాయి. పార్టీ అధిష్టానం ఈ కేటాయంపులపై లోతైన చర్చలు జరిపి, సమతుల్యతను కాపాడేలా నిర్ణయాలు తీసుకుంది. శాఖల కేటాయింపు విషయంలో సమగ్ర చర్చల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ఢిల్లీకి వెళ్లారు. మంగళవారం ఏఐసీసీ ప్రధాన కార్యాలయం ఇందిరా భవన్‌లో ఆయన పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, పార్టీ సంస్థాగత వ్యవహారాల కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో సమావేశమయ్యారు. సుమారు గంటన్నర పాటు జరిగిన ఈ సమావేశంలో శాఖల కేటాయింపుపై విస్తతంగా చర్చించి, అంతిమ నిర్ణయానికి వచ్చారు. కాంగ్రెస్ అధిష్టానం ఈ శాఖల కేటాయింపు విషయంలో సీనియారిటీ, అనుభవం, ప్రాంతీయ సమతుల్యతను దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకుంది. ఈ కేటాయంపులు పార్టీలో ఐక్యతను, రాష్ట్రంలో పరిపాలనా సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తాయని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

## నా పోరాటం ఇక్కడితో ఆగదు..

కేబినెట్‌లో చోటును కోల్పోయిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎక్స్ వేదికగా ఓ ఆసక్తికర పోస్ట్ చేశారు. తెలంగాణ కేబినెట్‌లో నూతనంగా నియమితులైన వారికి ఎమ్మెల్యే రాజ గోపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు సేవ చేయడంలో వారికి సంపూర్ణ విజయం చేకూరాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. తనకు రాజకీయాలు అంటే పదవులు గానీ, అధికారాలు గానీ కాదని.. ప్రజల పట్ల తన నిబద్ధత, తెలంగాణ పునర్నిర్మాణం పట్ల తన కలలే తనకు ప్రేరణగా నిలిచాయని అన్నారు. అదే కారణంగా తాను తిరిగి కాంగ్రెస్ పార్టీకి వచ్చానని రాసుకొచ్చారు. తాను మంత్రిగా లేకపోయినా, పార్టీని బలపరిచే ప్రయత్నాల్లో, ప్రజల మద్దతుతో ముందుకు సాగుతానని తెలిపారు. ప్రజల సమస్యలు వినడంలో, వారి హక్కుల కోసం పోరాడడంలో, వారి గొంతుకను ప్రభుత్వం వరకు తీసుకెళ్లడంలో తాను ఎప్పటికీ ముందుంటానని రాజగోపాల్ రెడ్డి తెలిపారు. తన రాజకీయ ప్రయాణం ఇక్కడితో ఆగదని? కొన్నిసార్లు, పదవి లేకుండానే ప్రజల మధ్య పనిచేసే అవకాశం ఎంతో శక్తివంతంగా మారుతుందని.. తాను కూడా అదే మార్గాన్ని ఎంచుకున్నాని రాజగోపాల్ రెడ్డి తాను చేసిన పోస్ట్‌లో రాసుకొచ్చారు.

## వేరొకరి వ్యాఖ్యలకు పిటిషనర్‌ను ఎలా అరెస్ట్ చేస్తారు

### తక్షణమే విడుదల చేయాలి: సుప్రీం కోర్టు

హైదరాబాద్, జూన్ 13 : అమరావతిపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న అభియోగాల కేసులో సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావుకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. శుక్రవారం కొమ్మినేని బెయిల్ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ పీకే మిశ్రా ధర్మాసనం ఆయనను వెంటనే విడుదల చేయాలని ఆదేశించింది. కొమ్మినేని యాంకర్‌గా వ్యవహరించిన సాక్షి టీవీ చర్చలో పాల్గొన్న విశ్లేషకుడి వ్యాఖ్యలతో కొమ్మినేనికి సంబంధంలేదని, వేరొకరి వ్యాఖ్యలకు పిటిషనర్‌ను ఎలా అరెస్ట్ చేస్తారని ధర్మాసనం ప్రశ్నిం చింది. కిందికోర్టు విధించిన షరతులకు లోబడే బెయిల్ మంజూరు చేస్తున్నట్టు పేర్కొన్నది. కొమ్మినేని బెయిల్‌పై 'ఎక్స్' వేదికగా ఏపీ మాజీ సీఎం జగన్ హర్షం వ్యక్తంచేశారు. సుప్రీంకోర్టు ఆదేశాలు చంద్రబాబుకు చెంపపెట్టు అని అన్నారు. నిరంకుశంగా, అప్రజాస్వామికంగా, అరాచకంగా వ్యవహరిస్తున్న చంద్రబాబుకు న్యాయస్థానం గట్టి బుద్ధిచెప్పిందని పేర్కొన్నారు. ప్రాథమిక హక్కులకు, స్వేచ్ఛకు అరెస్ట్ తీవ్ర భంగకరమని సుప్రీంకోర్టు చెప్పడాన్ని స్వాగతిస్తున్నట్టు జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు.

# జాతీయ స్థాయి సదస్సు





మనప్రజాప్రతినిధి//హయత్‌నగర్, జూన్13:గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, హయత్‌నగర్ లో చరిత్ర విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్న డా. ఎన్. వెంకటేశ్వర్లు, ఒస్మానియా యూనివర్సిటీ చరిత్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సు .ప్రాంతీయ చరిత్రల పటములు: శక్తి, గుర్తింపు, సంస్కృతి లో సక్రియంగా పాల్గొన్నారు.డా. వెంకటేశ్వర్లు మాటాడు మాట్లాడుతూ రాష్ట్రంలోని సామాజిక ఉద్యమాలలో భాగ్య రెడ్డి వర్మ పాత్ర" అనే అంశంపై తన పరిశోధనా పత్రాన్ని సమర్పించారు.ఈ పత్రంలో భాగ్య రెడ్డి వర్మ గారి దళిత సాధికారతకు సంబంధించిన పోరాటం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన అపార కృషి మరియు హైదరాబాదు రాష్ట్రంలోని సామాజిక సవాళ్లపై ఆయన పాత్ర విశదీకరించబడింది.ఈ ప్రస్థావన విశిష్ట చరిత్ర శాస్త్రవేత్తలు, పరిశోధకులు మరియు విద్యావేత్తలచే ఎంతో ఆహ్లాదకరంగా స్వీకరించబడింది. డా. వెంకటేశ్వర్లుకు వారి అసాధారణ విద్యా సేవలకు గుర్తింపుగా సర్టిఫికేట్ ఆఫ్ అప్రిసియేషన్ అందజేయబడింది.తేదీ: 13 జూన్ 2025 స్థలం:ఒస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్

# ప్రైవేట్ పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలోమెరుగైన విద్య

మనప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 13 జూన్ :మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కందికట్కూర్ పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల విద్యాధికారి సిహెచ్ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయని అన్నారు. ఉపాధ్యాయుల యొక్క కృషి వలన అన్ని పాఠశాలలో విద్యార్థుల నమోదు పెరిగిందని తెలిపారు. రాఘవేంద్ర హాస్పిటల్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు విద్యార్థులకు టీ షర్ట్స్,పాంట్స్ పంపిణీ చేశారు. వారికి ఉపాధ్యాయులు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నిర్మల, పాఠశాల




**-రైలుబడి లో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం**
**-మండల ఎంఈఓ సిహెచ్ శ్రీనివాస్ గౌడ్**

ప్రధానోపాధ్యాయుడు బద్దం రవీందర్ రెడ్డి, పావని, రాజు, లక్ష్మి, మాజీ ఎంపీటీసీ యాస తిరుపతి,బి విజయ్, పాఠశాల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# భారీ స్పందన ఉచిత టైలరింగ్ శిక్షణకు...

మనప్రజాప్రతినిధి// నారాయణఖేడ్ కాంసెన్సీ :మహిళా స్వయం ఉపాధి కోసం ఉచిత టైలరింగ్ శిక్షణ... గ్రామీణ నిరుపేద మహిళ స్వయం ఉపాధి కోసం ఉచిత టైలరింగ్ శిక్షణను వేగవంతం చేసినట్టు గ్రామ స్వరాజ్య కోఆర్డినేటర్ ఆలూరే మహానంద తెలపడం జరిగింది. కంగటి మండలం నాగూర్ బీ లోని కుట్టు శిక్షణ కేంద్రానికి వచ్చిన 30 కుట్టుమిషన్లు ఏ ఈ ఓ గీత , మాజీ ఎంపీటీసీ ప్రారంభించారు. ఆలూరే మహానంద మాట్లాడుతూ.మండల వ్యాప్తంగా ఉచిత టైలరింగ్ శిక్షణ ఇస్తామని గ్రామీణ నిరుపేద మహిళలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి




# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు భారీచేరికలు...

మనప్రజాప్రతినిధి/రాజన్నజిల్లా తేదీ ,13, జూన్ :ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా కుసుమ రామయ్య బాలుర ఉన్నత పాఠశాల, సిరిసిల్ల ఉపాధ్యాయ బృందం ఈరోజు బివై నగర్ ప్రాథమిక పాఠశాల ని సందర్శించి, తల్లిదండ్రులకు, విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే నాణ్యమైన విద్య అందుతుందని అవగాహన కల్పించడం జరిగింది. తదనంతరం బి వై నగర్ పాఠశాలలో చదువుతున్న 5వ తరగతి విద్యార్థులు భారీగా సంఖ్యలో కుసుమ రామయ్య పాఠశాలలో అడ్మిషన్ తీసుకున్నారు. బి వై నగర్ హెబిటేషన్ పరిధిలో ఉన్న బడీడు పిల్లల్లో 6, 7,8 తరగతుల్లో దాదాపుగా 47 మంది విద్యార్థులు బడిలో అడ్మిషన్ తీసుకున్నారు.ప్రాథమిక పాఠశాలలో





నూతనంగా అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులకి ఈరోజు అక్షరభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పీ ఎస్ బీ వై నగర్ ప్రధానోపాధ్యాయులు మ్యాన ఆంజనేయులు స్టాఫ్ సెక్రటరీ కుమ్మరి మల్లేశం పాకాల శంకర్ గౌడ్ కొప్పు రాములు, మాధవి, రజిత, జ్యోతి, పరమేశ్వరి తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలు వింటున్న ఎమ్మార్వో

మనప్రజాప్రతినిధి //చేర్యాల, జనగామ :చేర్యాల మండలం ఆకుకూరు గ్రామంలో భూభారతి కార్యక్రమానికి చేర్యాల ఎమ్మార్వో దిలీప్ నాయక్ పాల్గొన్నారు. గ్రామ రైతుల భూమి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ భూమి సమస్యలు ఉన్నా రైతులు ఈ కార్యక్రమం ద్వారా వారి సమస్యలు చెప్పవసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ము రవి,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన



**-భూభారతితో భూ సమస్యలకు పరిష్కారం**

కార్యదర్శి అందె నాని బాబు, ఆకునురు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకుల రాజు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బూమని బాలరాజు,గ్రామ రైతులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన

మనప్రజాప్రతినిధి// చేర్యాల, జనగామ :చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్బిఐ బ్యాంకు సమీపంలో మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, సోషల్ మీడియా గురించి, అపరిచిత వ్యక్తుల గురించి, సామాజిక రుగ్మతల గురించి, అవగాహన కల్పించిన హుస్నాబాద్ షీటీమ్ బృందం సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి వాట్సప్ కు వచ్చే ఎలాంటి లింకులు ఓపెన్ చేయవద్దు ఎవరైనా బ్యాంకు అధికారులని మాట్లాడితే బ్యాంకు ఎకౌంటు డీటెయిల్స్ ఎవరికీ తెలుపవద్దు చాలా జాగ్రత్తగా ఉండాలి అనుకోకుండా ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 ఫిర్యాదు చెయ్యాలి సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మవద్దు.మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో




ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాద్యత. గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. అవగాహన కల్పించిన షీటీమ్ బృందం హెడ్ కానిస్టేబుల్ సదయ్య మహిళ కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ, తదితరులు ఉన్నారు

# అక్షర అభ్యాసం

మనప్రజాప్రతినిధి//తిరుమలగిరి:తేదీ 13 6 2025 శుక్రవారం తిరుమలగిరి నందు ఉదయం 10:30 గం లకి సామూహిక అక్షరాబ్యాసం కార్యక్రమంలో పాల్గొన్న లితిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గౌరవ లిశ్రీమతి యెల్సొజు చామంతి నరేష్ ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి చామంతి నరేష్ గారు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలని బాగా అభివృద్ధి చేశారని , తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెడుతూ నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయంగా 5000 ప్రకటించారు. భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధికి సంపూర్ణంగా సహకరిస్తానని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పి ఎస్ సి చైర్మన్ తాసిల్దార్ ఎంపీడీవో ఎంఈఓ ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి , ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు కవిత , సత్యనారాయణరెడ్డి



వెంకట్రామనర్సయ్య సౌమ్యబాయి రవీందర్ , తల్లిదండ్రులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణకై షీటీమ్స్ ఏర్పాటు




మనప్రజాప్రతినిధి//కొండపాక: సమాజంలో జరుగుతున్న నేరాల పట్ల మహిళలు అప్రమంతంగా ఉండాలని కుక్కునూరు పల్లి ఏఎస్ఐ సువర్ణ, గజ్వేల్ షీ టీం బృందం మహేందర్ రెడ్డి, మహిళ కానిస్టేబుల్ శ్యామల, రామచంద్రారెడ్డి, మహేష్, రవి, మహపాల్ అన్నారు. శుక్రవారం కుక్కునూరు పల్లి మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు మహిళలకు రక్షణగా ఉన్న చట్టాలు, సైబర్ నేరాల గురించి వివరించారు. మహిళలు వ్యవసాయ పనులపై ఒంటరిగా వెళ్లేటప్పుడు ఒంటిపై బంగారం ఉంటే దొంగతనం జరిగే అవకాశం ఉంటది కాబట్టి జాగ్రత్త పడాలని, అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మాటలు నమ్మవద్దని మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని భద్రత మా ముఖ్య బాధ్యత అన్నారు. గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమంతంగా ఉండాలన్నారు. సెల్ ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ఫోన్ వల్ల ఎంతో మంచి ఉందో అంతా చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దని సూచించారు. ఎవరైనా వేధింపులకు గురి చేసి మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీ టీం నెంబర్ 8712667434 ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు, సమాచారం అందించిన వారి పేర్లు గొప్పగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

# ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు



మనప్రజాప్రతినిధి,//సంగారెడ్డి జిల్లా జూన్ 13:పటాన్‌చెరు మండల పరిధిలో ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టు శ్రీధర్ మండల విద్యాశాఖాధికారి నాగేశ్వర్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రైవేట్ పాఠశాలలు 2009 విద్యా హక్కు చట్టాన్ని తుంగలో తొక్కుతూ అడ్మిషన్, డొనేషన్ పేరుతో తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నాయి. యూనిఫార్ములు, పాఠ్యపుస్తకాలు కూడా అధిక ధరలకు అమ్ముతూ నిబంధనలను

**-అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి**

**-పటాన్‌చెరు ఎంఈఓకు వినతిపత్రం అందజేసిన నవభారత్ నిర్మాణ్ యువసేన ప్రతినిధి**

ఉల్లంఘిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది," అని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలల వీలుచూసే ధరల విధానం, ప్రభుత్వ పాఠశాలల వైపు ఆసక్తి తగ్గేలా ప్రభావం చూపుతున్నదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో అన్ని అంశాలను మండల విద్యాశాఖాధికారికి తెలియజేశామని, తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను బలోపేతం చేయడం ద్వారా ప్రైవేట్ విద్యాసంస్థల పోటీ ధోరణికి ప్రత్యామ్నాయం కట్టుబట్టేలా చర్యలు చేపట్టాలని మెట్టు శ్రీధర్ అభిప్రాయపడ్డారు.

# ఎమ్మెల్యే ఆరోగ్యం త్వరగామెరుగవ్వాలి



**-ఎమ్మెల్యే పల్లా త్వరగా కోలుకోవాలని చేర్యాల నుంచి యాదగిరి గుట్ట వరకు పాదయాత్ర**

**-పాదయాత్ర చేపట్టిన చేర్యాల పట్టణానికి చెందిన భూమిగారి రాజేందర్**

మనప్రజాప్రతినిధి//దినపత్రిక, చేర్యాల :సిద్ధిపేట జిల్లా చేర్యాల పట్టణం నుంచి యాదగిరి గుట్ట వరకు పాదయాత్ర చేపట్టారు పల్లా రాజేశ్వర్ రెడ్డి అభిమానులు, అనుచరులు. ఇటీవల ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రం లో గాయపడి సోమాజిగూడ యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు త్వరగా కోలుకోవాలన్న కోరికతో ఈ పాదయాత్ర ప్రారంభించారు. వైద్యుల పర్యవేక్షణలో ఉన్న ఎమ్మెల్యే ఆరోగ్యం త్వరగా మెరుగవ్వాలని వారు లక్ష్మి నర్సింహా స్వామి వారికి రేపు మొక్కులు చెల్లించనున్నారు పాదయాత్ర చేసేవారిలో చేర్యాల పట్టణానికి చెందిన మూడో వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడుభూమిగారి రాజేందర్, వారితో పాటు భూమిగారి విజయ్, పుట్ట యశ్వంత్, కల్లాటి విశ్వతేజ ఉన్నారు,ఈ పాదయాత్ర కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల నరసయ్య చేర్యాల మండల అధ్యక్షులు అనంతుల మల్లేశం దూల్మిట్ట మండల నాచగొని వెంకటేష్ ఎర్రోళ్ల రామచంద్రం పూర్మ వెంకటరెడ్డి. మంచాల కొండయ్య. యూత్ మండల అధ్యక్షులు రాజేష్. తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీ లో నాణ్యమైన సేవలు




మనప్రజాప్రతినిధి/రాజన్నజిల్లా తేది, 13 ,జూన్ :అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని ఈరోజు గంభీరావుపేట మండలం లోని లింగన్నపేట సెక్టార్లలో జరిగిన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమము నిర్వహించడం జరిగింది. జిల్లా సంక్షేమ అధికారి పీ లక్ష్మీరాజ్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా లింగన్నపేట గ్రామంలో సెంటర్ వారీగా అంగన్వాడీ టీచర్ల యొక్క ప్రగతిని పరిశీలించారు. అలాగే మండలం లో చాలామంది అర్హులైన లబ్ధిదారులు ఉన్నారని వారందరినీ నమోదు చేయించాలని ఆదేశించారు.

అలాగే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క గారు అంగన్వాడి కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని తెలిపారు అలాగే గౌరవ కలెక్టర్ సందీప్ కుమార్ జా ఐఏఎస్ గారు అంగన్వాడీ కేంద్రాలకు భవన నిర్మాణాలకు ప్రత్యేక నిధులు మంజూరు చేస్తూ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అంగన్వాడీ కేంద్రంలోకి రావడం వలన పిల్లలకి నాణ్యమైన పౌష్టికాహారం అందుతుందని గుర్తు చేశారు. అలాగే ప్రతిరోజు ఆయమ్మ లేదా టీచరు ఇంటి వద్దకు పిల్లల్ని తీసుకురావడం తీసుకువెళ్లడం, ఉచిత మధ్యాహ్న భోజనం, ఉచిత విద్య ఆంగ్ల మాధ్యమం లో అందించడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా పెరుగుదల పర్యవేక్షణ చేయడము శారీరక లోపాలను మానసిక లోపాలను గుర్తించడము కూడా జరుగుతుందని తెలిపారు అలాగే పోషకాహార లోపం ఉంటే దాన్ని సరి చేయడానికి ప్రత్యేక బాలామృతం కూడా అందించడం జరుగుతుందని తెలిపారు... కావున ఇట్టి విషయాన్ని ప్రజలందరికీ తెలియజేసి అనవసరంగా ఖర్చులు పెంచుకోకుండా ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యని వినియోగించుకోవాలని సూచించారు. అలాగే కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్లే మెటీరియల్, స్మార్ట్ టీవీలో విద్యుత్ సౌకర్యం కూడా అంగన్వాడీ కేంద్రాలలో కల్పిస్తున్నట్లు తెలియజేశారు. కాబట్టి అంగన్వాడీ టీచర్లు అందరూ పిల్లలని తప్పనిసరిగా నమోదు చేసి అంగన్వాడీ కేంద్రాలను ప్రగతి పథంలో తీసుకెళ్లాలని సూచించారు... ఈ కార్యక్రమంలో డి హబ్ ఆర్డినేటర్ రోజా, ప్రొటెక్షన్ అధికారి శ్రీనివాస్ , టీచర్లు గీత బాల, వనజ, రజనీ, ఉమ రాణి, సునీత లు పాల్గొన్నారు.

# సొంతింటి కల సాకారం



మనప్రజాప్రతినిధి//జనగావం నియోజకవర్గం: జనగావం నియోజకవర్గం, తరిగోప్పుల, మండల కేంద్రంలో పేదవాడి సొంతింటి కలను సహకారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కి,మరియు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన మండల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు. జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షుల,ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు తరిగొప్పుల మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వగలబోయిన యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో ఈరోజు తరిగొప్పుల మండలంలోని తరిగొప్పుల, అంక్సాపూర్ ,బంజారా పల్లి గ్రామాలలో ఇంద్రమ్మ ఇళ్ల కు ముగ్గు పోసి ప్రారంభించడం జరిగింది. అదేవిధంగా తరిగొప్పుల మండలంలోని వాచ్య తండా గ్రామపంచాయతీ లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల పనులను పరిశీలించడానికి వచ్చిన తరిగొప్పుల మండల ఎమ్మార్వో మరియు వాచ్య తండ గ్రామపంచాయతీ కార్యదర్శి తో కలిసి పాల్గొనడం జరిగింది,ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బృంగి శివకుమార్, చేర్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ అర్జుల పోసి రెడ్డి ,తరిగొప్పుల మండల ఉపాధ్యక్షులు కత్తుల సాయి రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి యాకుబ్ పాషా, మండల యూత్ అధ్యక్షుడు అర్జుల అరుణ్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్రవల్లి పోచయ్య, మండల్ ప్రధాన కార్యదర్శి పింగిలి ఇంద్రారెడ్డి, నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

# అక్షరాభ్యాస కార్యక్రమం



మనప్రజాప్రతినిధి//దినపత్రిక ,చేర్యాల, జనగామ : జనగామ నియోజకవర్గం చేర్యాల మండల కేంద్రంలోని శభాష్ గూడెం గ్రామం లో రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నటువంటి బడిబాట కార్యక్రమంలో భాగంగా ఈరోజు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింద ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మరాఠి సంతోష్, ఏ.ఏ.పీ.సీ చైర్మన్ శ్రీమతి గుడ్డేటి కనక లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి రాగులరాంబాబు,ఉపాధ్యాయినులు సోమారపు రేణుక,బండమీది స్వప్నరాజశేఖర్ విద్యార్థుల తల్లిదండ్రులు మరియు మహిళా సంఘాల ప్రతినిధులు, వివో గజ్జి పూర్ణ,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు మరియు గ్రామ యువత పాల్గొన్నారు. ఇన్చార్జ్ ఎంపీడీవో మహబూబ్,కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఒకటవ తరగతిలో చేరబోయే విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి,విద్యార్థుల విద్య అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు,ఈ యొక్క కార్యక్రమం నిర్వహించడం ద్వారా విద్యార్థులకు బడి పట్ల ఆసక్తి పెంచుతుంది మరియు బడికి బడి పట్ల ఉన్నటువంటి భయాన్ని తీసేస్తుంది అనే అభిప్రాయపడ్డారు.

# పూజ్యశ్రీ యా రెడ్డిని సన్మానించిన కలెక్టర్ తేజస్ నందలాల్

మనప్రజాప్రతినిధి//తిరుమలగిరి : ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్షల్లో జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో చదివిన దుంపల పూజ్యశ్రీయ రెడ్డి పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించినందుకు సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ వారి చేతుల మీదుగా గురువారం కేంద్రంలోని తన ఛాంబర్ లో సన్మానించారు. తిరుమలగిరి మున్సిపల్ కేంద్రానికి చెందిన



దుంపల మురళీధర్ రెడ్డి–లక్ష్మీ ప్రియ దంపతుల కూతురైన పూజ్యశ్రీయా రెడ్డి జాజిరెడ్డి గూడెం మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో పదవ తరగతిలో 567 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థాయిలో జిల్లాలో ద్వితీయ స్థాయిలో ఉత్తీర్ణత సాధించినందుకుగాను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా షీల్డ్ తో పాటు ప్రశంసా పత్రం,అబ్దుల్ కలాం ఆత్మకథ డైరీ తో పాటు రూ 2వేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా శ్రియా రెడ్డినీ పాఠశాల ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయులు,తిరుమలగిరి మండల ప్రజలు అభినందించారు.

# విమాన ప్రమాద ఘటన బాధాకరం

మనప్రజాప్రతినిధి//సిద్దిపేట జిల్లా:విమాన ప్రమాదంలో సుమారు రెండు వందల డెబ్బై మంది చనిపోవడం ఎంతో కలచివేసిందని, ఇలాంటి దుర్ఘటనలు ఎంతో బాధాకరమని, డిసిసి ప్రధాన కార్యదర్శి ఎండి షాబుద్దీన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ గుజరాత్ లో జరిగిన విమాన ప్రమాద ఘటన అత్యంత బాధాకరమని, టాటా కంపెనీ వారు మృతి చెందిన ఒక్కొక్కరికి నష్టపరివారంగా రూ.కోటి ప్రకటించడం ఆహ్వానిస్తున్నామని, కేంద్ర ప్రభుత్వం కూడా ఆలోచించి రూ.కోటి నష్ట పరిహారం ఇవ్వాలీ మరియు వారి



- డిసిసి ప్రధాన కార్యదర్శి ఎండి షాబుద్దీన్

కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉండాలని కోరారు. మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు మెరుగు రాజు, అనిల్ రఘు పలువురు పాల్గొన్నారు

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

మనప్రజాప్రతినిది//చేగుంట జూన్ 13 :విద్యార్థులు శ్రద్ధగా చదువుకుంటే భవిష్యత్తులో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ అన్నారు . శుక్రవారం చేగుంట మండల్, చందాయిపెట్ లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు,యూనిఫామ్, లు అందజేశారు,విద్యార్థుల ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు రవీందర్ మాట్లాడుతూ.. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, మా పాఠశాలలో అన్ని మౌలిక వసతులు ఉన్నహి అని, గ్రామం



లో ఉన్న విద్యార్థులను, మా ప్రభుత్వ పాఠశాల చేర్పించాలని ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఉపాధ్యాయులు,ఊర్మిళ, శివ కుమార్, నరేష్, అమ్మ పాఠశాల కమిటీ చైర్మన్ శిల విరమణి, అంగన్వాడి టీచర్, గ్రామస్తులు పబ్బ నాగేష్ గుప్తా,అవుపోతు స్వామి యాదవ్, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారిగా నిత్యానంద

మనప్రజాప్రతినిధి//మెదక్ జూన్ 13:జిల్లా పౌరసరఫరాల అధికారిగా నిత్యానంద శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్? రాహుల్? రాజ్?ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందించారు. ఇప్పటి వరకు మెదక్? జిల్లా సివిల్? సప్లయి అధికారిగా పని చేసిన సురేష్? రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లాకు బదిలీ కాగా... ఆయన స్థానంలో జగిత్యాల జిల్లా నుంచి నిత్యానంద మెదక్?కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నిత్యానంద మాట్లాడుతూ...జిల్లా కలెక్టర్, అడిషనల్? కలెక్టర్ ఆదేశాలు సలహాలు, సూచనలు పాటిస్తూ పౌరసరఫరాల శాఖ విధులను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వెంట సివిల్? సప్లయి డీఎమ్? జగదీశ్? తదితరులు

# పోగొట్టుకున్న 13 మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పగింత





మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా: పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఇప్పటివరకు 2276 మొబైల్ ఫోన్లను రికవరీవివరాలు వెల్లడించిన అడిషనల్ డీసీపీ లా ఆర్డర్ పోగొట్టుకున్న13 మొబైల్ ఫోన్లను ( సిఇఐఆర్) సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ద్వారా ట్రాక్ చేసి బాధితులకు అప్పగించినట్లు అడిషనల్ డీసీపీ లా%డ%ఆర్డర్ ప్రసాద్ రావు తెలిపారు. పోగొట్టుకున్నచోరీకి గురైన మొబైల్ ఫోన్ ను బాధితులు (సిఇఐఆర్) పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడంతో మొబైల్ ఫోన్ ట్రాక్ చేసిన ఐటి సెల్ బృందం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచనలతో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో యజమానులకు అడిషనల్ డీసీపీ చేతుల మీదుగా అప్పగించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ...సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ విధానంతో సుమారు నాలుగు లక్షల విలువ గల 13 ఫోన్లను ట్రేస్ చేసి, నిజమైన యజమానులకు అప్పగించినట్లు తెలిపారు. ఒక్కొక్క మొబైల్ ఫోన్ యాభై వేల నుండి 10 వేల రూపాయలు ఖరీదు గల ఫోన్లను ట్రాక్ చేయడం జరిగిందన్నారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఇప్పటికే 4483 మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్నట్లు (సిఇఐఆర్) పోర్టల్ ఫిర్యాదులు నమోదు కాగా 2276 ఫోన్ల ట్రాక్ ను గుర్తించి మొబైల్ ఫోన్లను రికవరీ చేసినట్లు తెలిపారు. ప్రస్తుత జీవన శైలిలో మొబైల్ ఫోన్ అత్యంత కీలక పరికరం అయ్యిందని, ఏదైనా సమాచారం తెలుసుకోవాలన్న...నగదు లావాదేవీలు చేయాలన్న మొబైల్ ఫోన్ పైనే ఆదారపడేంతగా ప్రాదాన్యం సంతరించుకుందని అన్నారు. మొబైల్ ఫోన్ ఎక్కడైనా పోగొట్టుకున్న /చోరికి గురైతే పరిస్తితి ఎలా ఉంటుందో ఊహించనవసరం కష్టమేనని అన్నారు. పోయిన ఫోన్ లను వెతికి పెట్టడానికి పోలీస్ యంత్రాంగం ఇప్పటికే పలు రకాల సాంకేతిక అంశాలను ఉపయోగిస్తుందన్నారు. సెల్ ఫోన్ల రికవరీ లో కీలకంగా వ్యవహరించిన ఐటి సెల్ ఎస్సై సత్యనారాయణ, టెక్నికల్ బృందాన్ని ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ అభినందించారు.

# కుటుంబ నియంత్రణ విధానాన్ని తీసివేయాలి

మనప్రజాప్రతినిధి// చేగుంట జూన్ 13: –బిజెపి మండల అధ్యక్షులు ఎల్లారెడ్డి చేగుంట బిజెపి అధ్యక్షులు దొంతి రెడ్డి ఎల్లారెడ్డి శుక్రవారం రోజు మీడియా సమావేశం లో మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల, ఎన్నికల లో ఇద్దరు సంతానం కంటే ఎక్కువ ఉందరాదు అనే నిబంధనను తీసివేయాలి, ఈ నిబంధనతో ఎంతో మంది నాయకులు ప్రజలు ఒకరు లేక ఇద్దరు తో సరి పెట్టుకుంటున్నారు ఇప్పటి కే బంధుత్వ,వరుసలు, కనుమరుగయ్యే పరిస్థితి కి వచ్చింది,సంతానం ఉత్పత్తి తగ్గడంతో పెండ్లిలు,కూడ కావడం లేదు ఎంతో మంది యువతి యువకులు వయస్సు పై బడి పెండ్లి ల కోసం ఎదురు చూస్తున్నారు. ఈ నిబంధన ప్రభుత్వ ఉద్యోగానికి, ప్రభుత్వం ఇచ్చే రాయితీలకు గాని లేని,ఈ సంతాన నిబంధన ఎన్నికల లో పోటీ చేసే వారికి ఎందుకు వర్తించాలి, ఈ నిబంధన గురించి ఇటు ప్రభుత్వాలు, కానీ ఎన్నికల కమిషన్ గాని, అలోచించి ఇట్టి నిబంధనను తొలగించాలని చెగుంట భారతీయ జనతా పార్టీ మండల శాఖ తరుపున, మండల పార్టీ అధ్యక్షుడు దొంతిరెడ్డి ఎల్లారెడ్డి డిమాండ్ చేసారు.



# భూ భారతి చట్టం

మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా :ఖమ్మం అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్ష, కార్యదర్శులకు, అధికారులకు భూ భారతి చట్టంపై అవగాహన కల్పించిన అదనపు కలెక్టర్ ప్రభుత్వం రూపొందించిన నూతన భూ భారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యల పరిష్కారానికి మార్గం లభిస్తుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం అదనపు కలెక్టర్, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావుతో కలిసి కలెక్టరెట్ లోని సమావేశ మందిరంలో సహకార శాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్ష, కార్యదర్శులకు, కో ఆపరేటివ్ అధికారులకు భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు భూ భారతి చట్టం తీసుకుని వచ్చారని, దీని ద్వారా భూ సమస్యలు సత్వర పరిష్కర మవుతాయనీ, భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్లపై ప్రజలకు అభ్యంతరం ఉంటే అప్పీల్ చేసుకునే అవకాశం భూ భారతి చట్టం



కల్పించిందని, తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు అప్పీల్ చేసుకోవచ్చని, గతంలో కేవలం సివిల్ కోర్టుల ద్వారా మాత్రమే లభించే పరిష్కారం నేడు రెవెన్యూ వ్యవస్థ దగ్గర అందుబాటులో ఉంటుందని అన్నారు. వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి హక్కుల రికార్డులో మ్యుటేషన్ చేస్తారని, తహసిల్దార్ నిర్దేశ వ్యవధి 30 రోజుల లోగా విచారణ జరిపి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. పెండింగ్ సాదా బైనామా సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ భూభారతి చట్టంపై ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి గంగాధర్, డిసిసిబి సీఈఓ వెంకట ఆదిత్య, వరంగల్ తెలంగాణ కో ఆపరేటివ్ యూనియన్ వైస్ ప్రిన్సిపల్ రాజయ్య, కో ఆపరేటివ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలుడు మృతి

మనప్రజాప్రతినిధి// న్యూస్ )నల్లగొండ:గుడిపల్లి మండలం కి చెందిన కేషనేనిపల్లి తండా చెందిన జటోతూ ఝాన్సీ ఈనెల 6న 8 నెలల గర్భం తో ఆసుపత్రికి వచ్చింది.ఆమెను పరిశీలించి న డాక్టర్లు వార్డులో ఉంచారు.ఆమెకు కొంత కడుపునొప్పి తీవ్ర తరం అవ్వడం తో నిన్న సాయంత్రం డెలివరీ చేయగా బాబు పుట్టాడు.బాబు చనిపోయాడు.ఆమె కు అనారోగ్యం విషమించడం తో తల్లి ని గాంధీ ఆసుపత్రికి తరలించారు ఆమె పరిస్థితి విషమం గా ఉండటం తో ఆమె తరుపున బంధువులు నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి డాక్టర్ల నిర్లక్ష్యం అని లంబడా హక్కుల నాయకులు పెద్ద ఎత్తున అక్కడకి చేరుకొని కలెక్టర్ వచ్చే వరకు మేము కదలము అని జిల్లా వైద్య అధికారిని అలాగే జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ని తక్షణం సస్పెన్షన్ చేయాలని డిమాండ్ చేశారు.గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ నల్లగొండలో అధికార యంత్రంగం జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ చీమ కుట్టినట్లు కూడా వ్యవహరించడం లేదు అని రాష్ట్ర స్పెషల్ బ్రాంచ్ వాళ్ళకి తెలిపినట్లు.అవసరం అయితే జిల్లా కలెక్టర్ కార్యాలయం కి జిల్లా ఎస్పీ కార్యాలయం కి కూడా తాళం వేస్తాం అని హెచ్చరించారు.అలాగే బాబు కుటుంబానికి మూడు ఎకరాల భూమి,ప్రభుత్వ ఉద్యోగం,ఒక కోటి నగదు ఇవ్వాలని.తక్షణమే ఆ వైద్యులు ను విధుల నుండి తీసివేయలని అట్రాసిటీ కేసు నమోదు చేసి మాకు కాపీ ఇస్తేనే ఇక్కడ నుండి లేస్తాము అని డిమాండ్ చేస్తున్నారు.సంఘటన దురదృష్టకరం:ఆర్డీవో అశోక్ రెడ్డి:ఆసుపత్రికి చేరుకున్న ఆర్డీవో బాధిత కుటుంబాలతో,గిరిజన నాయకులతో మాట్లాడారు సంఘటన దురదృష్టకరం అని అన్నారు..మీ డిమాండ్లు మాకు తెలుపండి ని వారు అడిగారు అలాగే మీ సమస్య పరిష్కారం దిశగా పని చేద్దాం అని డిమాండ్స్ ని పేపరు రూపములో రాయండి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అన్నారు.ఈ విషయం కలెక్టర్ స్థాయిలో ఉంది అని అన్నారు.ఇలాంటి సంఘటనలు జరిగినపుడు 25 వేలు నేను తక్షణ సహాయం చేస్తా అని అన్నారు.మీ డిమాండ్లు కలెక్టర్ గారితో మాట్లాడి చేస్తాం అన్నారు. ఫోటో రైటప్:ఆసుపత్రి ముందు బైఠాయించిన బంధువులు,గిరిజన సంఘాల నాయకులు.




**-నార్మల్ డెలివరీ అని అలసత్వం తో బాలుడు మృతి**

**-ఆసుపత్రి చుట్టూ ముట్టిన గిరిజన సంఘాలు...**

**-పభుత్వ ఉద్యోగం కోటి నగదు ఇవ్వాలి అని ఆసుపత్రి ముందు బైఠాయింపు**

**-జిల్లా కలెక్టర్ ఆఫీస్ కి,ఎస్పీ ఆఫీస్ కి తాళం వేస్తాం...**

# డాక్టర్ స్రవంతి
# టీబి లేని మండలం గా తీర్చిదిద్దాలి

మనప్రజాప్రతినిధి//పెన్ పహాడ్ జూన్ 13 :పెన్ పహాడ్ మండలాన్ని టిబి లేని మండలం గా తీర్చిదిద్దాలి అని డాక్టర్ స్రవంతి అన్నారు. శుక్రవారం దోసపాడు గ్రామంలో టిబి , షుగర్, బిపి వ్యాధుల నివారణకై సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండల దోస పహాడ్ గ్రామంలో మండల వైద్యాధికారి డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో దోస పహాడ్ లో ప్రత్యేక క్యాంపు నిక్షయ్ శివిర్-2క్యాంపు నిర్వహించడం జరిగింది.ఈ క్యాంప్ లో 33 మంది నుండి కళ్ళే (తెమడ) నమునాలను సేకరించి సిబినాట్ ల్యాబు కు పంపడం జరిగింది అని తెలిపినారు. క్యాంపుకు వచ్చినవారికి షుగర్, రక్త పరీక్షలు చేయడం జరిగింది అన్నారు. క్షయవ్యాధి రాకుండా ముందు జాగ్రత్తగా నివారణ చర్యలు(తగు జాగ్రత్తలు)తీస్కోవాలని, మరియు వారం రోజులుగా రాత్రి పూట జ్వరం, ఎడతెర్పి దగ్గు, తేమడలో రక్తపు చారలు రావడం,ఆకలి మంద గిచడం,బరువు తగ్గటం



వంటి లక్షణాలలు ఉన్నచో అనుమానిత క్షయ లక్షణాలు గా గుర్తించి మీ సమీప ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎమ్ లను సంప్రదించండి లేదా ప్రాథమికఆరోగ్యకేంద్రం పెన్పహాడ్ లో సంప్రదిచి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని, వ్యాధి నిర్ధారణ ఐతే క్షయ మందులు ఉచితంగా 6 నెలలు ప్రా.ఆ.కే. పెన్పహాడ్ లో ఇస్తారు అని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో భూతరాజు. శ్రీనివాసులు ఎంపిఎచ్ఈఒ, లింగాల. రాజు ఎల్టి, ఎం. ఫ్రిన్సీ ఎస్ ఎస్టీఎస్,ఎంపిఎచ్ఎ(ఎఫ్) సి హెచ్. ధనమ్మ, ఎ%శీ%పిఎచ్ఏ లు మిరియాల. రమేష్, పెండెం. మధు, 102పైలట్ బి.నరేష్,ఆశా కార్యకర్తలు ఏ. సైదమ్మ, జి ఉపేంద్ర, టి.గోవర్ధన, ఈ. సైదమ్మ మరియు గ్రామప్రజల పాల్గొన్నారు.

# జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారిగా నిత్యానంద

మనప్రజాప్రతినిధి//మెదక్ జూన్ 13:జిల్లా పౌరసరఫరాల అధికారిగా నిత్యానంద శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్? రాహుల్? రాజ్?ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందించారు. ఇప్పటి వరకు మెదక్? జిల్లా సివిల్? సప్లయి అధికారిగా పని చేసిన సురేష్? రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లాకు బదిలీ కాగా... ఆయన స్థానంలో జగిత్యాల జిల్లా నుంచి నిత్యానంద మెదక్?కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నిత్యానంద మాట్లాడుతూ...జిల్లా కలెక్టర్, అడిషనల్? కలెక్టర్ ఆదేశాలు సలహాలు, సూచనలు పాటిస్తూ పౌరసరఫరాల శాఖ విధులను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వెంట సివిల్? సప్లయి డీఎమ్? జగదీశ్? తదితరులు ఉన్నారు.



# బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్ :ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని జనవిజ్ఞాన వేదిక సమతా హైదరాబాద్, మేడ్చల్ జిల్లా కమిటీ, సీఆర్వై సంయుక్తంగా జవహర్‌నగర్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సీపీసీర్ సభ్యురాలు గోగుల సరిత మాట్లాడుతూ.. పిల్లలను పనిలో పెట్టడం వారి హక్కుల హరణ అని, చదువు, ఆట, ఆరోగ్యమే బాల్యానికి అవసరమన్నారు. ఎస్‌హెచ్ఓ సైదయ్య బాల కార్మికత నేరమని, పోలీసులు చర్యలు తీసుకుంటామని చెప్పారు.సమతా ఉప కన్వీనర్ డా. రజినీ బాల్యాన్ని ఎవరూ హరించకూడదని సూచించారు. సీఆర్వై ప్రతినిధి హీమ బిందు మాట్లాడుతూ.. తమ




అధ్యయనంలో తెలంగాణలో 66 మంది చిన్నారులు ఇంకా పనిలో ఉన్నట్టు గుర్తించామన్నారు. జనవిజ్ఞాన వేదిక నాయకులు మాట్లాడుతూ.. చట్టాల అమలులో లోపం, పేదరికం, అవగాహన లేకపోవడమే బాల కార్మికతకు ప్రధాన కారణాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పోస్టర్ ప్రదర్శనలు, చిన్నారుల ప్రదర్శనలు, తల్లిదండ్రులకు అవగాహన సమావేశాలు, ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్ఐ కృష్ణ, రాష్ట్ర నాయకులు రాజా, ఆనంద్ కుమార్, ఎం.శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల కు విజ్ఞాపన

ఖమ్మంమనప్రజాప్రతినిధి న్యూస్ జూన్,13 :ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో జిల్లా ఆఫీసు నిర్మాణం కొరకు ప్రభుత్వపరంగా 2000 గజాల స్థలం కేటాయించవలసిందిగా ఖమ్మం నియోజకవర్గ శాసనసభ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు, తుమ్మల నాగేశ్వరరావు కి మెమోరాండం ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి చందర్రావు, తక్షణ మాజీ అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు (సూరి), ప్రధాన కార్యదర్శులు వనమా కిరణ్ కుమార్, గోళ్ళ రాధాకృష్ణమూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పాల్వాయి వెంకటేశ్వరరావు, వనవమా విశ్వేశ్వరరావు, నూకల



శ్రీనివాసరావు, కన్యకా పరమేశ్వరి దేవ్యాలయం అధ్యక్షులు మేళ్లచెరువు వెంకటేశ్వరరావు, గుమ్మడవెల్లి శ్రీనివాసరావు, చారుగుండ్ల వెంకట లక్ష్మీ నరసింహారావు, పాల్వాయి సీతయ్య, కొప్పరపు బలరాం, పసుమర్తి లక్ష్మణరావు, వసుమర్తి రాంబాబు, చలవాది నగేష్, దోసపాటి శ్రీనివాసరావు, అనుమోలు శ్రీనివాసరావు, తల్లాడ రమేష్, కల్వకుంట్ల గోపాల్ రావు, రాయపూడి రవికుమార్, రాయపూడి జయరాం, వీరవెల్లి రాజేష్, మృత్యుంజయరావు, బూర్లె పుల్లారావు, విన్నమూరి వెంకట సుబ్బారావు, దోసపాటి చంద్రశేఖర్, రేగూరి శ్రావణ్ కుమార్, వెంపటి జగదీష్, మాడిశెట్టి మదన్మోహన్, బూర్లె లక్ష్మీనారాయణ తేలుకుంట ఓంకార్, మల్లాల యుగేందర్ కందిబండ వేణుగోపాల్ కైలాసపు వేణుగోపాల్ పసుమర్తి శ్రీనివాస్ తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# 100 రోజుల ప్రణాళికలో భాగంగా

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ కీసర:నాగారం మున్సిపల్ పరిధిలోని రచ్చ రామ్ రెడ్డి గార్డెన్స్ లో మహిళలకు తడి మరియు పొడి చెత్త పై అవగాహన కల్పించడం జరిగినది. రోజు వారి కార్యక్రమాలలో మిగిలిన తడి చెత్తను తన ఇంటిలోనే కంపోస్ట్ ఎరువు తయారు చేయు విధానాన్ని అవగాహన కల్పించనైనది.జాతీయ పోషక ఆహార సమస్త వారి ప్రతినిధి ఆధ్వర్యంలో రోజువారి పోషక ఆహార విలువలపై అవగాహన కల్పించనైనది ?స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో తయారుచేసిన ఉత్పత్తులను మేళాలో ప్రదర్శించినైనది.రాబోయేం వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని రాంపల్లిలోని 3వ వార్డ్ డిఎస్ఆర్ ఎంక్లేవ్ లో నాలా క్లీనింగ్ చేయనైనది. ?రాంపల్లి వార్డు కార్యాలయంలో సిబ్బందికి హెల్త్



క్యాంప్ నిర్వహించనున్నది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీ. ఎస్.భాస్కర్ రెడ్డి,మేనేజర్ శ్రీ. బి. సురేష్ రెడ్డి, జాతీయ పోషక ఆహార నుండి శ్రీ. ఋషికేష్, మెప్మా ఎడిఎంసీ శ్రీ.నరసింహ మరియు మెప్మా సభ్యులు పాల్గొన్నారు.